

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

మంగళవారం 11-08-2026 | పేజీలు :08


## డ్రగ్స్ ఉచ్చులో చిక్కొద్దు: సీఐ భాస్కర్

**యాదగిరిగుట్ట, ఆగస్టు 10 (విజన్ఆంధ్ర)**



మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యంతోపాటు కుటుంబం,ఆర్థిక పరిస్థితి, సమాజం పై తీవ్ర ప్రభావం చూపుతుందని యాదగిరిగుట్ట సీఐ బొడ్డుపల్లి భాస్కర్ తెలిపారు. యాదగిరి గుట్ట మండలం చిన్నగౌరాయిపల్లి గ్రామంలో సోమవారం మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గంజాయి, హెరాయిన్, కొకైన్, మెథాంఫెటమైన్ తదితర మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. చెడు స్నేహాలు, డ్రగ్స్ ప్రలోభా లకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైతే శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక సమస్యలు తలెత్తుతాయని వివరించారు.గ్రామంలో డ్రగ్స్ విక్రయం, వినియోగం అనుమానాస్పదం గా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన, స్నేహితులు, రోజువారీ కార్య కలాపాలపై నిఘా ఉంచాలని సూచించారు. యువతను క్రీడలు, విద్య, ఆరోగ్యకరమైన కార్యక్రమాల వైపు ప్రోత్సహించాలని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణస్వామి,ఖాజా మొయినుద్దీన్,ఇంద్రారెడ్డి,పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరి వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు..

### వర్షాభావ పరిస్థితుల్లో పంట మార్పిడిపై

### రైతులకు అవగాహన:జడ్పీ సీఈవో డి. శిరీష

**నడిగూడెం, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర):**



వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల వైపు మళ్లాలని జడ్పీ సీఈవో డి. శిరీష సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, రైతులకు సాగు భారం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు.'రైతన్నలతో మాట-పంట మార్పిడికి బాట' కార్యక్రమంలో భాగంగా సోమవారం నడిగూడెం గ్రామంలో రైతులతో అధికారులు ముచ్చటించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ దామోదర్‌రెడ్డి రైతులతో మాట్లాడి వరి స్థానంలో ఆరుతడి పంటలు సాగు చేయాల్సిన అవసరం, వాటి ప్రయోజనాలు గురించి వివరించారు.వర్షాలు తక్కువగా ఉన్న సమయంలో అధిక నీరు అవసరమయ్యే వరి పంట సాగు రైతులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని, అందువల్ల పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పు చేసుకోవాలని అధికారులు సూచించారు. (మిగతావార్త 2వ పేజీలో )

## నాగార్జున సాగర్‌లో వరుణ యాగం





### ఆధ్యాత్మిక భావన తో నిండిపోయిన విజయ విహార్ ప్రాంగణం

### వేదమంత్రోచ్ఛారణలతో మారుమోగిన నాగార్జున సాగర్

### వరుణ్యాగాన్ని ప్రజలు తిలకించే విధంగా ఎల్ఈడీలు

### ఏర్పాటు చేసిన జిల్లా యంత్రాంగం

**నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు10(విజన్ ఆంధ్ర)**

దేశ,రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు,అర్చకుల మధ్య సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది.ఈ వరుణయోగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. ఋత్వి కులు,అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి,యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం,అంకురార్పణం,ఋష్యశృంగ పూజ,తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగిందన్నారు.కృష్ణానది ఒడ్డున చతుర్విధ పారాయణంతో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దంప తులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా యాద గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో,యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగం లో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకు ముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బి సి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి (మిగతావార్త 2వ పేజీలో )

## వర్షాలు లేక పత్తి పంటకు తీవ్ర నష్టం

### ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్న రైతన్న

### వర్షాభావంతో మొలక దశలోనే పత్తి రైతులకు కష్టాలు

### పెట్టుబడులు పెరిగినా ఫలితం కనిపించని పరిస్థితి

**నాంపల్లి, ఆగస్టు,10(విజన్ ఆంధ్ర):**

జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షాకాల సీజన్..ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకోవడంతో ఆగస్టు నెల వచ్చినప్పటికీ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. దీంతో పత్తి సాగుపై ఆధారపడిన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తొలకరి వర్షాలను నమ్ముకుని పత్తి విత్తనాలు వేసిన రైతులకు ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నిరాశ కలిగిస్తున్నాయి. వర్షాలు సకాలంలో పడకపోవడంతో పత్తి మొక్కలు ఆశించిన స్థాయిలో ఎదగడం లేదు. కొన్ని ప్రాంతాల్లో విత్తనాలు మొలకెత్తినా తేమలేమితో మొక్కలు వాడు పట్టిపోతున్నాయి. మరికొన్ని చోట్ల విత్తనాలు వేసిన తర్వాత సరైన వర్షం లేకపోవడంతో భూమిలో తేమ తగ్గిపోయి పంట ఎదుగుదల మందగించింది.

**పెట్టుబడులు పెరిగి.. దిగుబడిపై అనిశ్చితి..**

పత్తి సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, దుక్కులు తదితర ఖర్చులు ఇప్పటికే చేసిన రైతులకు వర్షాభావం పెద్ద సమస్యగా మారింది. పంటకు అవసరమైన సమయంలో వర్షాలు కురవకపోతే తిరిగి



విత్తనాలు వేసే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు..**

పత్తి పంటకు ప్రారంభ దశలో తగినంత తేమ అవసరం. ప్రస్తుతం వర్షాలు ఆలస్యం కావడంతో పంట భవిష్యత్తుపై రైతుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు వాతావరణ పరిస్థితులు ఎప్పుడు అనుకూలిస్తాయో తెలియక రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.

**వర్షాల కోసం వరుణ దేవునికి ప్రత్యేక పూజలు..**

వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాలని రైతన్నలు ప్రజలు వరుణ దేవునికి పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరుణదేవుడుమాత్రం చిరుజల్లులతోనే సరి పెడుతున్నాడు. మబ్బులు మాత్రం పడుతున్నాయి. (మిగతావార్త 2వ పేజీలో )

## స్వదేశీ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న మోడీ

### - ఏఐకేఎస్ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

### జైల్ భరోను అడ్డుకున్న పోలీసులు,జూలకంటి అరెస్టు



**మిర్యాలగూడ, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర ):**

దేశ సంపదనుకార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలనువ్యతిరేకించి దేశ సంపదను కాపాడుకోవాలని ఏఐకేఎస్ జాతీయ నాయకుడు, (మిగతావార్త 2వ పేజీలో )

## నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

**బీబీనగర్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**




కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, విబిజి గ్రాంజీ స్కీమ్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులు విభజన రాజకీయాలు చేస్తున్న మతోన్మాద శక్తులు దేశాన్ని వీడాలని సిఐటియు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయు అఖిల భారత కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలో జైలుభరో కార్యక్రమం సందర్భంగా స్థానిక రహదారి బంగ్లా నుండి బ్రాహ్మణపల్లి రోడ్డు అటు నుండి పోచంపల్లి రోడ్డు చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి ఆ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో మూడు దిక్కుల రోడ్లలో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. అనంతరం వ్యక్తిగతకు పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో సంపద సృష్టిస్తున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర శ్రామికులకు సంబంధించిన చట్టాలను రద్దుచేసి మరింత సులువుగా కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులు దోపిడి చేసుకునేందుకు వీలుగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందన్నారు. పనిగంటలు ఒకవైపు పెంచుతూ మరోవైపు కనీస వేతనాలను పెంచకుండా యాజమాన్యాలకు అవకాశాలు ఇస్తుందన్నారు. సమిష్టి బేరసాలలకు అవకాశం లేకుండా యాజమాన్యం చెప్పిందే కార్మికులు వినాల్సి ఉంటుందనే పద్ధతుల్లో లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. పార్లమెంట్లో విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చి దేశమంతటా విద్యుత్తు ను ప్రవేట్ పరం చేసి విద్యుత్ చార్జీలు పెంచే ప్రయత్నానికి పూనుకుంటుందన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో చేయకుండా రైతాంగాన్ని నిలువునా మోసం చేసిందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పని దినాలు లేకుండా, పని కల్పించకుండా కేంద్రం తన వాటాను 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బండారు శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, రైతు సంఘం మండల నాయకులు బండారు శ్రీరాములు, రేసు రామచంద్రారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ, నాయకులు సయ్యద్ ఉమర్, మేకల బాబు, బాలబోయిన జంగయ్య, సందెల రాజేష్, ఎర్రోళ్ల ఉపేందర్, లోకదాస్ పవన్, నాంపల్లి భాస్కర్, సిల్వేరు రమేష్, రామారావు, మార్కండేయ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

**నకిరేకల్ ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర ):**



సోమవారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటిన్నియల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక స్టేడియం లో వాకింగ్ చేసే వాకర్స్ కు ఉచిత షుగర్ బి పి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి దాదాపు 150 మెంబెర్స్ కు పరీక్షలు చేయడం జరిగింది. అదేవిదంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో వీల్స్ మరియు మీల్స్ కార్యక్రమం లో భాగంగా ప్రోగ్రాం చైర్మన్ చాట్ల నగేష్ జన్మదినము సందర్బంగా వారు దాదాపు 200 మందికి అల్పాహారం పెట్టడం జరిగింది. పై కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన లయన్ లీడర్స్ ప్రెసిడెంట్ లయన్ సూదిరెడ్డి బాబురెడ్డి చార్టర్ ప్రెసిడెంట్ లయన్ ఎంజేఫ్ యానాల రజనీకాంత్ రెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ ఐ సత్యనారాయణ డిస్ట్రిక్ట్ +ూ మెంబర్ యర్ర శంబులింగారెడ్డి డీసీ మెంబెర్ శేఖర్ శెట్టి పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ కందాల ప్రేమనాథరెడ్డి పాస్ట్గ జ రావిరాలఅశోక్ పాస్ట్ ప్రెసిడెంట్ వంటే పాక సోమేశలయన్ లీడర్స్ యానాల రాంరెడ్డి ఆదిరాల ప్రవీణ్ చాట్ల నగేష్ కొడిదల శ్రీనివాస్ అల్లుగబెల్లి విజయకుమార్ రెడ్డి, సైదులు ప్రదీప్పవార్ సైదులు పాల్గొన్నారు.

## స్వదేశీ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న మోడీ

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం జైల్ భరో కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూడ లోని స్థానిక బస్టాండ్ ఎదుట సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోనిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటిమాట్లాడుతూ కేంద్రంలో అధి కారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలుఅనుసరిస్తుందన్నారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వానికివ్యతిరేకంగా స్వాతంత్రం కొరకు సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టు బడిదారులకు,మతోన్మాదులకు వ్యతిరేకంగ ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం నయావఉదారవాద సంస్కరణలను అమలు చేస్తూ ఉందని అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందన్నారు. సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసిందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాలను 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని అన్నారు. అంతేకాక కార్మికుల ప్రాథమిక హక్కు అయినా సమ్మెను కాలరాస్తూ దానిపై ఆంక్షలు విధించడమే కాక కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ కష్టతరం చేసిందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ పథకాన్ని నీరు గార్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. జైలు పరో సందర్భంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడటంతో పోలీసులు జూలకంటి రంగారెడ్డి సహా నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కుతరలించారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మల్లేష్,రవి నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకు లు రమేష్,చేనేత కార్మిక సంఘం నాయకులు భావండ్ల పాండు, ఐద్వా నాయకురాలు గోవర్ధన, అరుణ,సైదమ్మ, అనసూర్య,వామపక్ష రైతు సం ఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు,వసుక్కుల మట్టయ్య, టాప్రా నాయకులు జగదీష్ చంద్ర,సత్యనారాయణ రావు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర నాయక్,ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ నాయక్,సైదా నాయక్ పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**చిట్యాల, ఆగస్టు 10(విజన్ ఆంధ్ర);**




కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. చిట్యాలలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపిన జైల్ భరో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చిట్యాలలో భారీ ర్యాలీ నిర్వహించి భువనగిరి రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. కేంద్రంలో ఉన్న మోదీ విదేశీ పర్యటనలు తప్ప ప్రజలకు చెప్పుకోదగ్గ స్థాయిలో నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ వల్ల కార్మికులకు, విద్యుత్ సంస్కరణల వల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు చేర్పులు చేసి కూలీల పొట్ట మీద కొట్టారని విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసన ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, హెల్త్ డిపార్ట్ మెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పాల లక్ష్మయ్య, జనపాల జ్యోతి, దాడి అరుణ, కల్లూరి కుమారస్వామి, కోనేటి రాములు, పబ్బు స్వామి, వడ్డెపల్లి శంకర్, తిరుపతి, సిలివేరు యాదయ్య, దూడెల యాదయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, లడే రాములు, పంది నరేష్,జయమ్మ, పద్మ, సిరిపంగి యాదయ్య పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్‌లో వరుణ యాగం

వెంకటరెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మరో విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు,శాసనసభ్యులు శంకర్ నాయక్,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు లు కే కేశవ రావు ,సుదర్శన్ రెడ్డి ,మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి, ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి , బాలునాయక్,కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు లేక పత్తి పంటకు తీవ్ర నష్టం

పడే చిరుజల్లులు ఎక్కడ ఎప్పు డు పడతాయో కూడా అర్థం కానటువంటి పరిస్థితి.. చిరుజల్లులు కురిసిన ప్రతిసారివర్షాలుభారీగాకురవాలని అన్నదాతలుఆశగాఎదురు చూస్తున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి..**

వర్షాభావంతో పత్తి పంట నష్టపోతే రైతులకు ఆర్థికంగా పెద్ద దెబ్బ పడే అవకాశం ఉందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిల ో పంట పరిస్థితులను పరిశీలించి, అవసరమైన సాగు సలహాలు అందించాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ విత్తనాలు, అవసరమైన వ్యవసాయ సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పుంజుకోవాలని, రైతుల కష్టాలు తొలగాలని పత్తి రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నాంపల్లి మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో వర్షం కోసం ఆకాశవైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతన్న.

## వరి వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు..

ఆరుతడి పంటల సాగుతో నీటిని పొదుపు చేయడంతో పాటు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏఈఓ మల్సూర్, నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్, రైతులు సుధీర్, యలక వెంకటరెడ్డి,నాగభూషణ,శ్రీహరి, సంజీవరెడ్డి,భద్రారెడ్డి, సంజీవరెడ్డి, వెంకన్నతో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా జయరామకృష్ణ

**పెన్‌పహాడ్, ఆగస్టు 10 ( విజన్ ఆంధ్ర):**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పెన్‌పహాడ్ మండల నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వగ్గు సోమన్న అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, జిల్లా కార్యదర్శి ముషం హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నీలకంఠం జయరామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మీసాల నాగయ్య, కార్యదర్శిగా గంగారపు హరికృష్ణ, కోశాధికారిగా కత్తి ఉపేందర్, సహాయ కార్యదర్శిగా మామిడి సైదులు, సంయుక్త కార్యదర్శిగా నన్నేపంగ నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మార్గదర్శకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం పని చేస్తుందని అన్నారు. అక్రిడేషన్ కమిటీలో సంఘానికి ప్రాధాన్యత ఇవ్వాలని హైకోర్టు వెల్లడించిన తీర్పును ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, విధి నిర్వహణలో వారిపై జరిగే దాడులను ఖండిస్తూ సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా కార్యదర్శి ముషం హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వగ్గు సోమన్న మాట్లాడుతూ నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని, జర్నలిస్టుల ఐక్యతే బలమని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**నాంపల్లి, ఆగస్టు, 10(విజన్ ఆంధ్ర):**



నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని మద్దతు తెలిపి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా జైల్ భరో కార్యక్రమం బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, తదనంతరం రెండు గంటల పాటు అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన తెలిపి వాహనదారులను ఆపి రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వచ్చి అరెస్టు చేసి స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్‌ను నోటిఫై చేయడం, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్టానికి సవరణలు వంటి చర్యలకు పూనుకోవడం ద్వారా పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలను తీసుకొస్తోందని విమర్శించారు. కార్మికుల శ్రమను మరింతగా దోచుకునేందుకు పని దినాలను పెంచుతూ, రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటల వరకు పెంచుకునే విధంగా యజమాన్యాలకు స్వేచ్ఛ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 8 గంటల పని, సమ్మె హక్కు, కార్మిక సంఘాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను లేబర్ కోడ్స్ ద్వారా కాలరాస్తున్నారని అన్నారు. వివిధ విభాగాలలో స్కీమ్‌లలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, గ్రామీణ పేదలకు ఏడాదికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఎదుళ్ళ సునీత సిఐటియు మండల ఏదుల్లా సునీత సిఐటియు మండల కన్వీనర్ మాట్లాడుతూరైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల్ కన్వీనర్ ఎదుళ్ల సునీత, కో కన్వీనర్ రేవెల్లి యాదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లింగం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, లక్ష్మణ్, గణేష్,కృష్ణయ్య అరుణ సులోచన రావులమ్మ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వట్టికోటి వెంకటయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరె లలిత, కవిత అరుణ అలివేలు, రైతు సంఘం నాయకులు కాశయ్య యాదయ్య రాములు వ్యవసాయ కార్మిక సంఘంనాయకులు ఈశ్వరయ్య జయప్రద,పాల్గొన్నారు.

## దేశీయ రైతుల పంటలకు గిట్టుబాటు ధర లేదు

**భువనగిరి, జూన్ 10(విజన్ ఆంధ్ర):**



సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో సిఐటియు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. 2 గంటల పాటు "రాస్తారోకో"భారీగా నిలిచిపోయిన వాహనాలు ,పోలీసుల అక్రమ అరెస్ట్ కేంద్ర ప్రభుత్వ,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్మిక , రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ నుంచి ప్రారంభమైన ర్యాలీ ర్యాలీ రైతు బజార్ వద్ద, రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాలరాస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ,స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల అమెరికా బ్రిటన్ ఇజ్రాయిల్ ,అనేక యురోపియన్ దేశాల ద్వారా 32 రకాల ఆహార ఉత్పత్తులు భారతదేశానికి దిగుమతి ఒప్పందంతో దేశీయ రైతులు పంటలకు గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని , వెంటనే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, విత్తన సవరణ చట్టాన్ని రద్దుచేసి రైతాంగాన్ని కాపాడాలని, విద్యుత్ సవరణ చట్టం వెంటనే రద్దు చేయాలని తెలిపారు .విద్యుత్ సవరణ చట్టం ద్వారా రైతాంగానికి అందుతున్న ఉచిత విద్యుత్తుకు ఎగనామం పెట్టి కుట్ర చేస్తుందని, పేదలు ఉపయోగిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ,ఎగ్గొట్టే విధంగా వ్యవసాయ బావులకు స్మార్ట్ మీటర్లు పెట్టి రైతులపై భారం మోపే విధానాలని నిరసించాలని పిలుపునిచ్చారు రోజువారి పని ఎనిమిది గంటలనుండి 10 గంటలకు పెంచడం, కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని, రుణ విమోచన చట్టం తేవాలని, ఆహార భద్రతా చట్టంలో పేదలకు కోత విధింపు చర్యలను విరమించుకోవాలని కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధానాలను కార్మికులు కర్షకులు ఏకమై మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, జిఎంబిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాసహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిలువేరు రామకుమారి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంధ మల్ల మాతయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, అన్నం పట్ల కృష్ణ, రజక సంఘం సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేశం,, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య బర్ల వెంకటేశం, మహిళా సంఘం నాయకులు కల్లూరు నాగమణి, వనం రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం,మాయరాణి, మచ్చ భాస్కర్ ,వల్దాసు అంజయ్య, నరాల నరసింహ, లలిత, కొండాపురం యాదగిరి ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల శివ, ఈర్ల రాహుల్, సుందరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ పండుగ

**భువనగిరి, జూన్ 10(విజన్ ఆంధ్ర):**



గోర్ బంజారా--లంబాడి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని వాడు కౌన్సిలర్ సుమయ్య తబుసం తెలిపారు. గోర్ బంజారా, లంబాడి సమాజం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చాటిచెప్పే పండుగల్లో అత్యంత ముఖ్యమైనది తీజ్ పండుగ అని నిర్వాహకులు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లోని 31వ వార్డులో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తీజ్ పండుగ అనగానే గోధుమలు, వాటి మొలకలు గుర్తుకు వస్తాయి. బంజారా సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన ఈ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుపుకుంటారు. తీజ్ పండుగకు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత మాత్రమే కాకుండా, తరతరాలుగా వస్తున్న గోర్ బంజారా--లంబాడి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, భావితరాలకు అందించడంలో కూడా ఎంతో గొప్ప ప్రాధాన్యత ఉంది. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలు, సంప్రదాయాలను నేటి తరం తెలుసుకుని, భవిష్యత్ తరాలు కూడా వాటిని కొనసాగించేలా చేయడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి. అలాగే తీజ్ పండుగ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రకృతి పచ్చదనంతో కళకళలాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ తీజ్ పండుగను ప్రతి ఏటా శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తీజ్ పండుగలో భాగంగా ముందుగా గోధుమలు, శనగలను నానబెట్టి, అనంతరం వాటిని బుట్టల్లో చల్లి మొలకలు వచ్చేలా పెంచడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. ఈ మొలకలను పవిత్రంగా భావిస్తూ తొమ్మిది రోజుల పాటు మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో తీజ్ వేడుకలను నిర్వహిస్తారు. అదే విధంగా 31వ వార్డు బంజారా హిల్స్‌లో తీజ్ పండుగకు శ్రీకారం చుడుతూ మొదటి బుట్టలో నానబెట్టిన గోధుమలు, శనగలను చల్లి మొలకల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. దీంతో తొమ్మిది రోజుల తీజ్ పండుగ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తీజ్ పండుగ బంజారా సమాజంలోని ఐక్యత, భక్తి, ప్రకృతిపై ఉన్న గౌరవం, పూర్వీకుల సంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పండుగ ద్వారా బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడటంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ బానోత్ వెంకట్ నర్సింహ నాయక్, ఘుగ్లోత్ వెంకన్న, బానోత్ సంతోష్, నునావత్ మహేందర్, బానోత్ జ్యోతి, బానోత్ లలిత, బానోత్ సరోజ, బానోత్ అనుషా, ఘుగ్లోత్ రాధ, బానోత్ లక్ష్మీ, ఘుగ్లోత్ దిందల్, బానోత్ చత్రు, బానోత్ సోమయ్య, బానోత్ భీమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అడ్డగూడూరు, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ ప్రజా జీవితంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి, బీఆర్ఎస్ మండల నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, పాశం విష్ణువర్ధన్, పూజారి సైదులు, దేశ బోయిన నాగయ్య, మందుల కిరణ్, గజ్జెలి రవి, వరిగడ్డి లోకేష్, గూడెపు పరమేష్, బాలరాజు, పురుషోత్తం రెడ్డి, జక్కుల యాదగిరి. పయ్యావుల రమేష్, మల్లయ్య, దావిద్, మత్యగిరి, మల్లేష్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ దోపిడీని తలపిస్తున్న కేంద్ర విధానాలు

**చండూరు ఆగస్ట్ 10 (విజన్ ఆంధ్ర)**

నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాల్లోకి రావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రంలో దేశవ్యాప్త జైల్ భరో సందర్భంగా సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ఫైనల్ రూల్స్, విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన చట్ట సవరణలతో పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు తెస్తోందని విమర్శించారు. 8 గంటల పని, సమ్మె హక్కు, ఉద్యోగ భద్రతను కాలరాస్తూ 12 గంటల పనివిధానానికి యజమాన్యాలకు స్వేచ్ఛ ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ, చిట్టి మల్ల లింగయ్య, మొగుదాల వెంకటేశం, రైతు సంఘం నాయకులు ఈరటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బల్లెం స్వామి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శంకర్, సైదులు, దాసరి కృష్ణయ్య, బిక్షమయ్య, యాదయ్య, నరసింహ, మున్సిపల్ యూనియన్ నాయకులు నల్లగంటి లింగస్వామి, కత్తుల సైదులు, బిపంగి నాగరాజు,



గండూరి వెంకన్న, రేణుక, కలమ్మ, ముత్తమ్మ, అలివేలు, జంగమ్మ, పెద్ద వెంకన్న, ఎల్లమ్మ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, గొల్లూరి నాగరాజు, రామ్మూర్తి, బిక్షం, నగేష్, సుమన్, నరేష్, శివ, సత్తయ్య, గిరి, కుమార్, సత్తయ్య, జగన్, విజయ్, రమేష్, ఆకాష్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు నారపాక నాగమణి, జయమ్మ, అరుణ, సుజాత, రాజేశ్వరి, అలివేలు, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను భారత్ తక్షణమే ఉపసంహరించుకోవాలి

**భువనగిరి, జూన్ 10(విజన్ ఆంధ్ర):**



అమెరికా తో ఒప్పందం చేసుకున్న భారత వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని నాశనం చేసే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ను తక్షణమే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య, ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ లు బీ జే పీ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం),భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు) ల ఆధ్వర్యంలో అమెరికా తో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ను వెంటనే రద్దు చేసుకోవాలని,4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భువనగిరి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా,రాజయ్య, జనార్ధన్ లు మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల కోసం,ఈ దేశ అభివృద్ధి కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బీ జే పీ ఏమాత్రం ఆలోచించకుండా పూర్తిగా బడా కార్పొరేట్ సంస్థలకు ముఖ్యంగా అమెరికా తో లాలూచిపడి దేశానికి,దేశ ప్రజలకు తీవ్ర ద్రోహానికి ఒడిగడుతుందని ఆరోపించారు.భారత్ లో ప్రజలు,రైతాంగం పండించిన వివిధ రకాల పంటలను,ఆహార పదార్థాలను అనేక రకాల వస్తువులను దేశంలో కొనే దిక్కు,ఎగుమతి చేసుకునే అవకాశం అమెరికా తో చేసుకున్న వాణిజ్య ఒప్పందం వల్ల కోల్పోతామని,సర్వం విదేశీ ముఖ్యంగా,అమెరికా, ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే వస్తువులపైననే ఆధారపడాల్సిన దుర్మార్గమైన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సుమారు 44 కార్మిక చట్టాలను,హక్కులను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చి, కార్మికులను యాజమాన్యాలు నిరంతర శ్రమ దోపిడీకి గురిచేస్తారని, ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించాలని వ్యవసాయ శాస్త్ర వేత్త స్వామి నాథన్ కమిషన్ చాలా స్పష్టంగా చెప్పినప్పటికీ వినకుండా,నేడు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించకపోగ,రైతాంగాన్ని,వ్యవసాయ రంగాన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పేరుతో బలహీనపర్చాలని చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జక్క దయాకర్ రెడ్డి, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పల్లె మల్లారెడ్డి, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల కొమురయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా సహాసయ కార్యదర్శి తమ్మడి అంజయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ఉదయ్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఊరడి రామచంద్రు,రైతు కూలీ సంఘం నాయకులు ఇప్ప రామకృష్ణ, ఏనుగుల విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బీబీనగర్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది మండల పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది కొండమడుగు గ్రామంలో గల మంగళ మైసమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు బి.ఆర్.ఎస్ మండల నాయకులు మరియు వివిధ గ్రామాల నాయకులు మరియు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలి

**నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు10 (విజన్ ఆంధ్ర):**



కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, కెవి పిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను లు హెచ్చరించారు.సోమవారం సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల, జాతీయ కమిటీ ల పిలుపుమేరకు జైల్ బరో కార్యక్రమంలో భాగంగా నిడమనూర్ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అనేక వాగ్దానాలు చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు.దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని పోరాడుతుంటే అవి పట్టించుకోకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పి దేశ ప్రజల ఆహార భద్రతకు ముప్పు తెచ్చే విత్తన చట్టాన్ని తేవడం,విద్యుత్ సవరణ చట్టం పేరుతో ప్రజలపై భారాల మోపే చర్యలు మానుకోకపోతే భారత రైతాంగం మోడీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.వందేళ్ళ క్రితం కార్మిక వర్గం తమ రక్తాన్ని చిందించి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా ఈ దేశంలో 30 కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు అంతో ఇంతో ఆసరాగా ఉన్న చట్టాన్ని రద్దుచేసి వ్యవసాయ కార్మికుల ఆకలి తో చంపే విబిజి రాంజీ చట్టం తేవడం ఏం న్యాయమని ప్రశ్నించారు. 79 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ వ్యక్తులకు కారుచౌకగా అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో భారత రాజ్యాం గం ప్రజాస్వామ్యం లౌకిక విలువలకు గోరి కట్టే విధంగా బిజెపి పాలన ఉందని విమర్శించారు.పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు నిరుద్యోగం కార్మికుల నిజ వేతనాలు పడిపోతూ ప్రజల అల్లాడుతుంటే మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తుందని వీటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్,సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య,రైతు సంఘం మండల అధ్యక్షులు నడ్డి నాగరాజు,ప్రజాసంఘాల నాయకులు ఆకారపు నరేష్,మల్లీ కంటి చంద్రశేఖర్,వింజమూరి శివ,కుంచెం శేఖర్,వెంపటి మహేష్,ముత్యాల కేశవులు,గుత్తా శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు లింగయ్య,శ్యామల రాజేష్,చిత్రం శ్రీను,కందుల పరమేష్,వెంకటమ్మ,సైదమ్మ,మేరమ్మ,సాంబయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో సంతోష్ గౌడ్

**రాజాపేట, ఆగస్టు 11 విజన్ ఆంధ్ర:**



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ సోమవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తన జన్మదినం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు గోత్రనామాలతో అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలు చేసి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పల్లె సంతోష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చేనేత శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి

### -ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్

**నాంపల్లి, ఆగస్టు, 10(విజన్ ఆంధ్ర):**



సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి మండలంలో సోమవారం నాడు సిపిఐ ప్రజా చైతన్య యాత్రకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేకిస్తూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో సిపిఐ పార్టీ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. అనంతరం తుమ్మలపల్లి గ్రామస్తులను సిపిఐ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఆగస్టు 6 నుండి 14 వరకు నల్లగొండ జిల్లాలో జరుగు ప్రజా చైతన్య ప్రచార యాత్రను, జయప్రదం చేసి, సెప్టెంబర్1న చలో ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోనికి నేటికీ 12 ఏళ్ళు పూర్తి చేసుకుంది. వారు ఎన్నికల సందర్భంగా దేశాన్ని అభివృద్ధి పదము వైపు తీసుకెళ్తామని, ఉపాధి, సంక్షేమం, సూపరి పాలన మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది. ఒక్క సమస్యను పరిష్కరించక పోగా నిరుద్యోగం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెనుబారం మోపుతుందని మండిపడ్డారు.పంటలకు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి. ప్రతి ఒక్కడికి ఉద్యోగం కల్పించాలి. మహిళా రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలి. ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలి. పేద బడుగు బలహీన వర్గాలకు ఇడ్లు ఇవ్వాలి. ఉపాధి పనులను కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఈ హామీలను నెరవేర్చని ఎడల బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదింపెంత వరకు ఉద్యమాలు నడుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, మండల కార్యదర్శి సుధనబోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు చెల్లం పాండురంగారావు, జనం పాట జగన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు, ఊరిపాక వెంకటయ్య, పల్లె సైదులు, కోరె సత్తయ్య, నేరెళ్ల సైదులు, గిరి స్వామి, రేవెల్లి సర్పంచ్ బట్టు శ్రీను, కానుగుల మహేష్, మోగుదాల సైదమ్మ, బుషిపాక యాదయ్య, ఉప సర్పంచ్, రేవెల్లి ఉప సర్పంచ్ వంగూరి సాయిలు, పల్లేటి దశరథ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చెన్నోజు వెంకటాచారి, సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అధ్యక్షునిగా కోయ యాకూబ్

**రాజాపేట, ఆగస్టు 10 విజన్ ఆంధ్ర:**




రాజాపేట లోని నవ భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సోమవారం ఎన్నిక అనంతరం వివరాలు తెలిపారు. ఎన్నికలలో యూత్ అధ్యక్షులుగా కోయ యాకూబ్ ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్దోళ్ల కమలాకర్, కార్యదర్శిగా రామ్ గళ్ళ కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ మధు,మాజీ ఉప సర్పంచ్ కోయ ఉపేందర్ , దేశాపండ ప్రసాద్, మాజీ అధ్యక్షులు యూత్ కోయా జాన్, సిరిపందా కుమార్, రాజు, ఆంజనేయులు, రవి ,రంగోల శ్రీనివాస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోయ యాకుబ్ మాట్లాడుతూ ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నవభారత్ యూత్ ఆధ్వర్యంలో అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. పలువురు అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్య దర్శులను సత్కరించి అభినందించారు.

## ఎన్డిడిపికి అప్పగించినా తీరని కష్టాలు

### ఆస్తులు విక్రయించినా చెల్లించని రైతుల బిల్లులు

### ప్రతినెల రెండు కోట్ల నష్టాల్లో సాగుతున్న మదర్ డైరీ

**రాజాపేట, ఆగస్టు 10 విజన్ ఆంధ్ర:**



ఎన్ డి డి పి కి అప్పగించి ఆరు నెలలు దాటినా మదర్ డైరీ కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. అతి విలువైన స్థలాలను అమ్మినప్పటికీ 20 కోట్ల రూపాయల రైతుల బిల్లుల బకాయిలు, అప్పులు ఉన్నాయి. ఎన్డిడీపీకి అప్పగించిన నిబంధనలను స్పష్టంగా బయట పెట్టకపోవడం పాలకవర్గం ఒంటెద్దు పోకడకు నిదర్శనమని రైతులు విమర్శిస్తున్నారు. డైరీలో కొందరు ఉద్యోగులు తప్పులు చేసినప్పటికీ సస్పెండ్ చేయకుండా, ప్రమోషన్లు ఇస్తూ కొందరిపై లేనిపోని ఆరోపణలతో సస్పెండ్ చేస్తూ కక్ష సాధింపు చర్యలకు చేపడుతున్నట్లు విమర్శిస్తున్నారు. అనవసరమైన ఆరోపణలతో గతంలో పనిచేసిన ఎండి కృష్ణ ను సస్పెండ్ చేసి పాలకవర్గం కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నట్లు కొందరు రైతులు విమర్శిస్తున్నారు. డైరీ కి వస్తున్న ఆదాయం ఖర్చు బేరీజు చేస్తే ప్రతి నెల రెండు కోట్ల రూపాయలు నష్టాల్లో డైరీ సాగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయినప్పటికీ రైతుల సంక్షేమం కోసం కార్యాచరణ కొనసాగించకపోవడం, పాల సేకరణ పెంచకపోవడం పట్ల పాలకవర్గాన్ని కొందరు చైర్మన్లు తప్పుపడుతున్నారు. ఎన్డిడిపి రిజక్ట్ చేస్తున్న పాల విషయంలో స్పష్టత ఇవ్వకపోగా జరిగే నష్టాన్ని ఎవరు భరిస్తారు అనేది పాలకవర్గం చెప్పడం లేదు. మదర్ డైరీ మనుగడ సాగే విధంగా మదర్ డైరీ పెద్దలు నిర్ణయాలు చర్యలు తీసుకోవడం లేదని సొసైటీ చైర్మన్లు బాహటంగా విమర్శిస్తున్నారు. మాజీ ఎండి కృష్ణ లాంటి ఉద్యోగులను సస్పెండ్ చేసి ఆరు నెలలు దాటినా విధుల్లో చేర్చుకోకుండా కోర్టు ఖర్చుల పేరుతో రెండు కోట్ల రూపాయలు డైరీ డబ్బులు వృధా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఎన్డిడీపీకి మదర్ డైరీ ని అప్పగించి ఆస్తులు పోగొట్టి మదర్ డైరీ కి భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారే విధంగా రైతుల నమ్మకాలను మమ్ము చేసే విధంగా పాలకవర్గం కొనసాగుతున్నట్లు ఆరోపిస్తూ ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రామన్నపేట, ఆగస్టు 10(విజన్ ఆంధ్ర )**



మండలంలోని ఇస్కిళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచ్ పైళ్ళ చందనవెంకట్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో 9వ వార్డు లో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రాంరంభించారు. ఈసందర్బంగా సర్పంచ్ పైళ్ళ చందన వెంకట్ రెడ్డి మాట్లాడుతు, గ్రామ అభివృద్దే లక్ష్యంతో తనుపనిచేస్తున్నాని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాన్నాని, సర్పంచ్ పైళ్ళచందన వెంకట్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బందెల నాగేష్, వార్డు సభ్యులు పబ్బు విజయ, కాటమయ్య, బందెల ధనలక్ష్మి, శ్రీను, కాకు రాలపు లక్ష్మ బిక్షంరెడ్డి, బందెల పరిశరాములు, బందెల నాగ ̗రాజ్, సురేష్,మేడి యాదయ్య, తాడూరు వెంకన్న, జిల్లా సైదులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న

## అడ్డగూడూరులో బోనాల పండుగ

**అడ్డగూడూరు, ఆగస్టు 10, (విజన్ ఆంధ్ర):**



అడ్డగూడూరు పట్టణ ప్రజలు ఈనెల 13న వనభోజనాలు మరియు 16న బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని జరుపుకో వాలని సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్ సోమవారం తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ నిదర్శనమని అన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

**భువనగిరి, జూన్ 10 (విజన్ ఆంధ్ర):**




కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కార్మికులు, రైతులు ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీల పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, వ్యవసాయ రంగాలను కార్పొరేట్, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కట్టబెట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను కుదించి, యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని, రైతులకు గిట్టుబాటు ధర, రుణభారం, పంటలకు న్యాయమైన ధర వంటి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. కార్మికులు, రైతుల కష్టార్జితాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్మికులు, రైతులపైనే ఉందని పేర్కొన్నారు.దేశ సంపదను సృష్టించే కార్మికులు, దేశానికి అన్నం పెట్టే రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ అనుకూల విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని ఎండీ ఇమ్రాన్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు నాయకులు దంతూరి జ్ఞానేశ్వర్, రామకృష్ణ, మద్రిపల్లి సాయి కిరణ్, పంజాల సాయి, మల్లెల అంజయ్య, రమేష్, పాండు, ఐలయ్య, రాములు, నరసింహ,జగన్,భాస్కర్ పాల్గొన్నారు.

## పాలకవీడు మండల పిఆర్టియు

## నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**పాలకవీడు, ఆగస్టు10 (విజన్ ఆంధ్ర):**



పాలకవీడు మండల పి ఆర్ టి యు-టీఎస్ నూతన కమిటీ ఎన్నిక ̗లు సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. మండల అధ్యక్షులుగా షేక్ యూసుఫ్,ప్రధాన కార్యదర్శిగా గోలి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా కందరబోయిన నాగరాజు, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా స్వప్న సపావత్, ఉపాధ్యక్షులుగా రాతికింది అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా కరుణాబాయి, మండల కార్యదర్శులుగా పెరుమాళ్ల ప్రశాంత్, ఎర్రమళ్ల సైదమ్మ ఎంపికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు-టీఎస్ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తోందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేక జీవోలు సాధించడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యతనిస్తూ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అదేవిధంగా సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోసం నిర్వహించనున్న మహాధర్నాలో ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి, సిపిఎస్ రద్దుపై తమ ఆకాంక్షను ప్రభుత్వానికి బలంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఇంజమూరి కాటయ్య, ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు కొండ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర బాధ్యులు ప్రకట శేఖర్ జిల్లా బాధ్యులు రూపావత్ గోప, గుగులోతు బాలు, మొక్క రమేష్, వినోద్, గోపి, కిరణ్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర):**



వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎండి అప్రోజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు రాబోయే రోజుల్లో మరిన్ని పుట్టినరోజులను ఇలాగే జరుపుకోవాలని అన్నారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు టిఆర్ఎస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజలను మోసం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి పలుసం రమేష్ ముద్దసాని కిరణ్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి కీసర సత్తిరెడ్డి ఆవుల నరసింహ బొడ్డుపల్లి కృష్ణ బోడిగే లింగస్వామి బలుగూరి నరేష్ రెడ్డి శ్రీరాముల నాగరాజు గంగాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

**నల్గొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 విజన్ ఆంధ్ర**



చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డులో గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, పురపాలక సంఘం చైర్మన్మోగుదాల పావని రమేష్ గౌడ్ సహకారంతో17వ వార్డు కౌన్సిలర్చింతల ఉమామహేశ్వరి సాయిలుకో ఆప్షన్ నెంబర్ పస్తం గంగరాములు గార్ల పర్యవేక్షణలో కల్లేట్ల నాగరాజు ఇంటి దగ్గర ఒకటి మరియు వీరయ్య ఇంటి దగ్గర ఒకటి మొత్తం రెండు విరిగిన పాత స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు నాటించడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ గారు మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సహకారంతో 17వ వార్డును అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్ కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు అధ్యక్షుడు ఎస్.కె యూసఫ్, వార్డు పెద్దలు కల్లేట్ల నాగరాజు, ఎర్రబోతు దయాకర్ రెడ్డి, వీణ తాజుద్దీన్, ఇమ్మడి ఈశ్వర్, రేవెల్లి రామచంద్రం, లైన్ మెన్ తిరుమలేష్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులతో మాట-పంట మార్పిడి కి బాట.

**పాలకవీడు, ఆగస్టు10 (విజన్ ఆంధ్ర)**



పాలకీడు మండలం కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ పార్థసారథి , వ్యవసాయ అధికారులు రైతులతో మాట పంట మార్పిడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ పార్థసారథి మాట్లాడుతూ పంట మార్పిడి గురించి ఆరుతడి పంటలు వేసుకోవాలని, వరి పంటకు ప్రత్యామ్నాయ పంటలు అయినా మినుములు, కందులు, అలసంద, జొన్న లు వేరుసెనగ మినువులు కూరగాయలు, వేసుకోవాలని ఎల్ నీ వో ప్రభావం వల్ల వర్షాలు పడక బావులలో నీరు బోర్లలో కూడా నీరు శాతం తగ్గి తక్కువగా పోస్తున్నాయి. అనవసరం గా వరి పంట వేసుకోవద్దని రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి సుజాత ,ఏఈవో శ్రీకాంత్ కార్యదర్శి . రాజ్ కుమార్ , సభ్యులు,రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరుణ యాగం సరే.. గోదావరి జలాలు ఎక్కడ?

**తుంగతుర్తి, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర):**



ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక చెరువులు, కుంటలు నిండక రైతాంగం పంటలను ఎలా కాపాడుకోవాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉందని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు.వరదలతో గోదావరి నది నీరు వృథాగా సముద్రంలోకి వెళ్తున్న సమయంలో ఆ నీటిని రైతుల పంటలకు అందించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వరాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని సీతయ్య పేర్కొన్నారు. గోదావరిలో వరద నీరు ప్రవహిస్తున్నప్పటికీ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరుణ యాగాలు నిర్వహించడం కంటే రైతుల పంటలను కాపాడేందుకు గోదావరి జలాలను అందించడం ముఖ్యమని అన్నారు.

**ముందస్తు అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం..**

వరుణ యాగాన్ని అడ్డుకుంటారనే భయంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తాటికొండ సీతయ్య విమర్శించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు.రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్న తమపై అక్రమంగా ముందస్తు చర్యలు తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ముందస్తు అరెస్టయిన వారిలో తాటికొండ సీతయ్య, గ్రామ నాయకులు బైరోజు దేవేంద్రచారి, కొల్లూరి లింగయ్య, కోరుకొప్పుల వెంకన్న ఉన్నారని తెలిపారు.రైతుల ప్రయోజనాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని సీతయ్య స్పష్టం చేశారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో.. కార్పొరేట్ విధానాలపై సమరభేరి



**గట్టుప్పల్ , ఆగస్టు 10, ( విజన్ ఆంధ్ర)**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్రవాదులు ఐక్యంగా పోరాటాల్లోకి రావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చాపల మారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారము గట్టుప్పల్ మండల కేంద్రంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్ నోటిఫై చేయడంతో పాటు విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్ట సవరణలు తీసుకురావడం ద్వారా కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికుల రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచుకునేలా యజమానులకు వెసులుబాటు కల్పించడం కార్మిక హక్కులను కాలరాయడమేనన్నారు.లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ముస్కు బుచ్చిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రావుల నరసింహ, కర్నాటి వెంకటేశం, అచ్చిని శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, టేకుమట్ల కృష్ణ, పర్సగోని యాదగిరి, పెదగాని నరసింహ, రేవెల్లి సత్తయ్య, చిక్కుల సైదులు, బొల్లెపల్లి చంద్రయ్య, కృష్ణయ్య, చెన్నయ్య, శంకరయ్య, వెంకటేశం, మహేష్, రాణి, వేదవతి,

# జైల్ భరోలో భవన నిర్మాణ కార్మికులు

**పాలకవీడు, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమానికి పాలకీడు మండలం నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ సందర్భంగా పాలకీడు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ధనవత్ నెహ్రూ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో పాలకీడు మండల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారని అన్నారు.కార్మిక సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఐక్యంగా పోరాటాలను కొనసాగిస్తామని ధనవంతు నెహ్రూ స్పష్టం చేశారు. జైల్ భరోకో తరలి వెళ్లిన వారిలో మండల కోశాధికారి తురక వెంకన్న, మండల నాయకులు ఎస్.కె రషీద్, రూపవతి బాలు, మూడు గోపాల్, శంకర్, కోటేశ్వరరావు, మహిళా కన్వీనర్ ఆది విజయ, పార్వతి, లక్ష్మి, శాంత, పాల్గొన్నారు.

# పంట మార్పిడితో ప్రయోజనాలు

**సూర్యాపేట, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**



రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడులను పెంచుకోవచ్చని సూర్యాపేట ఎమ్మార్వో సాయి గౌడ్ సూచించారు.సోమవారం సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామంలో రైతులతో మాట్లాడిన ఆయన పంట మార్పిడి ప్రాధాన్యతను వివరించారు.ఒకే పంటను వరుసగా సాగు చేయడం వల్ల భూసారం తగ్గే అవకాశం ఉందని, వివిధ రకాల పంటలను మారుస్తూ సాగు చేయడం ద్వారా నేలలో పోషకాలు సమతుల్యంగా ఉండేలా చూసుకోవచ్చన్నారు. రైతులు మార్కెట్ డిమాండ్, నీటి లభ్యత, నేల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు పంట మార్పిడిపై రైతులకు మరింత అవగాహన కల్పించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి సందీప్, ఏఈఓ ముత్తయ్య, పాల్గొన్నారు.

# వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి..

**నూతనకల్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**




భారత్ అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చూడి మధుసూదన్ రెడ్డి,గజ్జల శ్రీనివాస్ రెడ్డి,సామ సురేందర్ రెడ్డి,కూసు సైదులు,అంజపల్లి లక్ష్మయ్య,బత్తుల తిరుమలేష్, రమేష్,గోపి,లింగారెడ్డి,ప్రజా సంఘాల నాయకులు,బత్తుల జనార్ధన్,తొట్ల లింగయ్య, ఉపేందర్,నర్సిరెడ్డి,ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుమలగిరి (సాగర్), ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అనుముల గామ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ప్రజా సేవకుడు పగడాల సైదులు యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం తన సేవా కార్యక్రమంలో భాగంగా మృతురాలి కుమారుడు అనుముల యేసుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.ఎక్కడ ఏ ఆపద ఎదురైనా తన వంతు సాయం చేసేందుకు ముందుకు వస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ వారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ప్రజా సేవ చేయడమే తన కర్తవ్యంగా భావిస్తూ, తనదైన శైలిలో ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పున్నమ్మ సైదులు, ఆయన తోపాటు దండం శ్రీను, ఇరిగి సైదులు, అనుముల సోమయ్య, అనుముల గోపి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం

**యాదగిరిగుట్ట,ఆగస్టు 10(విజన్ఆంధ్ర)**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడటమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఆలేరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. గౌరాయిపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర మాసాయిపేట, సైదాపురం మీదుగా యాదగిరిగుట్టకు చేరుకుంది. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యావసర ధరలను నియంత్రించాలని, నిరుద్యోగం, రైతులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఆగస్టు 10,11 తేదీల్లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్ర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ,కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేష్, పేరబోయిన మహేందర్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి..

**నూతనకల్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**



వర్షా బావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతులతో మాట పంట మార్పిడికి బాట అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులంతా వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన కంది,పెసర, మినుములు,వేరుశనగ,జొన్న, ఉద్యానసాగు చేయాలని రైతులను కోరారు. అధికారులంతా రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించారు. వర్షాలు లేని కారణంగా ఇలాంటి తక్కువ నీరు అవసరమున్న పంటలను పండించినట్లయితే రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉండదని,నీరు లేని ఈ సమయంలో వరి పంట వేసి రైతులు నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ, మండల ప్రత్యేక అధికారి డిడి గ్రౌండ్ వాటర్ భారతి,తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,ఏ ఈ ఓ జానయ్యపాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలి

**తిరుమలగిరి (సాగర్ ) ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర ):**



కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవి నాయకు హెచ్చరించారు. సోమవారం సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల, జాతీయ కమిటీ ల పిలుపుమేరకు జైల్ బరో కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అనేక వాగ్దానాలు చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని పోరాడుతుంటే అవి పట్టించుకోకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పి దేశ ప్రజల ఆహార భద్రతకు ముప్పు తెచ్చే విత్తన చట్టాన్ని తేవడం,విద్యుత్ సవరణ చట్టం పేరుతో ప్రజలపై భారాల మోపే చర్యలు మానుకోకపోతే భారత రైతాంగం మోడీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ సిఐటియు మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా రాజవరం సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి బ్రి సైదయ్య కమిటీ సభ్యులు గోపి బ్రహ్మం గౌతం ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు సర్పంచ్ చేయూత..

**నూతనకల్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ చేయూతనిచ్చారు.సోమవారం ఆ చిన్నారుల ఇంటికి వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన గుండ్ల లింగయ్య, సరిత దంపతులు కొద్దికాలం తేడాతో ఒకరి తర్వాత ఒకరు మృతి చెందారు.వారికి నికిత,లిఖిత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో చిన్నారులు అనాథలుగా మిగిలారు వారికి వృద్ధాప్యంలో ఉన్న నాయనమ్మ గుండ్ల ఐలమ్మ తోడుగా ఉంటూ సాకింది.గత కొద్ది రోజుల క్రితం కాలికి గాయం అవడంతో ఆపరేషన్ చేశారు.దానితో ఆమె పనిచేయలేని స్థితి రావడంతో ఇద్దరు చిన్నారులు చదువు మానేసి కూలీ పనులకు వెళ్లకుంటూ,అటు నాయనమ్మను చూసుకుంటూ బ్రతుకును కొనసాగిస్తున్నారు. దానిని చూసి తన వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయం చేసినట్లు వారు తెలిపారు.అనంతరం చిన్నారులు మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు తమకు సహాయ సహకారాలు అందించి ఇల్లు లేని,తల్లిదండ్రులు లేని, దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న మమ్ములను ఆదుకోవా ల ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న, కాపా రవికుమార్,మద్ది సంజీవరెడ్డి,ఏనిగ లింగారెడ్డి, దానబోయిన గోవర్ధన్,వీరమల్ల యాదగిరి,తదితర నాయకులు,కారోబార్ శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులను రద్దు చేయాలి

**తిరుమలగిరి, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర):**



దేశవ్యాప్తంగా సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు తిరుమలగిరి పూలే అంబేద్కర్ చౌరస్తానందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైలు బరో కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను తీసుకొస్తూ ప్రజల సంక్షేమాన్ని మర్చిపోయినటువంటి కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని విద్యుత్ సవరణ బిల్లు 2025, స్వామినాథన్ కమిషన్ ప్రకారం రైతులకు మద్దతు ధర కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం విదేశీ దేశాలతో చేసుకున్నటువంటి స్వేచ్ఛ వాణిజ ఒప్పందాన్ని అమలు చేయవద్దని ఒకవేళ అమలు అయితే విదేశీ వస్తువులను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడం వల్ల దేశంలో ఉన్నటువంటి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లు రాక రైతులు రోడ్డునప్పుడే పరిచి చూస్తుంది రైతు ఆత్మహత్యలు పెరుగుతాయి కావున ఇప్పటికైనా కింద ప్రభుత్వం పై సమస్యలపై స్పందించి ప్రజలకు అనుకూలమైనటువంటి చట్టాలను తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల మండల కార్యదర్శి కదారి లింగన్న ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు బూర్గుల ప్రభాకర్ సీఐటీయూ మండల కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మట్టిపల్లి లక్ష్మి చిత్తలూరు సోమన్న పడమటిరెడ్డి నాగన్న పులిమామిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతర పోస్టర్ ఆవిష్కరణ

**నార్కట్ పల్లి, ఆగస్టు 10(విజన్ ఆంధ్ర ):**



మానవ నాగరికతకు కుమ్మరి తొలి మెట్టని, కుండనే మానవ జీవనానికి ఆయువు పట్టు అని తెలంగాణ కుమ్మర సంఘం నాయకులు పేర్కొన్నారు. ?ఈ నెల 16న నల్గొండ జిల్లా ధర్మేశిపురం వద్దగల సదాశివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి తొలి శ్రావణ మాస బోనాల జాతర ఉత్సవాల కరపత్రాన్ని సోమవారం నార్కట్‌పల్లి మండల కులస్తుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈ ఉత్సవంలో సుమారు 3,000 మందికి పైగా కుమ్మ రు లు పాల్గొని అమ్మవారికి వైభవంగా 201 బోనాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కులబాంధవులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు రాధారపు బిక్షపతి, శ్రావణమాస బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ ఎగిరిశెట్టి అనిత–శ్రీశైలం, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మనగోటి వెంకన్న, మండల అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు రాధారపు దేవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కంచర్ల రాము, మహిళలు,సంఘం ప్రతినిధులు, కులస్తులు విశేషంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్..

**నూతనకల్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)**

నల్లగొండ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో నూతనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా,ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూర్చకుండా ఉండడంతో పాటు అడగడానికి వెళ్తారనే నెపంతో నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న, నాయకులు దేశపంగు మధు, ఉప్పల వీరు యాదవ్, నల్లగొండ మురళి,బండి అనిల్, మహేష్, సతీష్, సత్తిరెడ్డి, బజ్జి ఉన్నారు.

## సూర్యాపేట ప్రజల చిరకాల స్వప్నం కోసం చివరి వరకు పోరాడుతాం..

**సూర్యాపేట, ఆగస్టు 10:(విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట పట్టణానికి రైలు రాక ప్రజల చిరాకల స్వప్నమని దాన్ని సాకారం చేసేందుకు చివరి వరకు పోరాడుతామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సూర్యాపేటకు మొదట కేటాయించిన బుల్లేట్ ట్రైన్ అలైన్మెంట్ ను పునరుద్దరించాలంటూ ఉద్యమిస్తున్న బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులను సీఎం రేవంత్రెడ్డి పర్యాటన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సమస్యల సాధన కోసం, ప్రజల స్వప్నా లను సాకారం చేసేందుకు కంకణబద్ధులై పోరాడుతున్న నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట శంషాబాద్ నుంచి సూర్యాపేట, అమరావతి మీదుగా చెన్నై వెళ్ళాల్సిన రైలు మార్గాన్ని ఎందుకు మార్చాల్సి వచ్చిందో మార్చడం వెనుక ఎవరి ప్రయోజనాలున్నాయో యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు.రైలు మార్గం సూర్యాపేట జిల్లా ప్రజల చిరకాల స్వప్నమని ఈ రైలుమార్గం వస్తే ఈ ప్రాంతం మరింత అన్ని రంగాల్లో అబివృద్ది చెందుతుందన్నారు.ప్రజా సమస్యలపై పోరాడే నాయకుల అరెస్టులతో రైల్వే సాధన ఉద్యమాన్ని ఆపలేరని రైల్వే సాధన సమితి చేస్తున్న ఉద్యమాకి భారత రాష్ట్ర సమితి తరపున తాము పూర్తి అండగా ఉంటామని అన్నారు.మొదట కేటాయించిన బుల్లేట్ ట్రైన్ అలైన్మెంట్నుపునరుద్దరించేవరకు పెద్దఎత్తునఉద్యమిస్తామని హెచ్చరించారు.

## రోడ్డు విస్తరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష

**నార్కట్ పల్లి, ఆగస్టు 10(విజన్ ఆంధ్ర ):**



అభివృద్ధి పేరుతో ఆలస్యమవుతున్న పట్టణ రోడ్డు విస్తరణ పనులతో నిత్యం ట్రాఫిక్ నరకం అనుభవిస్తున్న ప్రజలు, ప్రాణాలు కోల్పోతున్న వాహన దారుల ఆవేదన చివరకు 'ఆమరణ నిరాహార దీక్ష' రూపం దాల్చింది. సోమవారం మండల కేంద్రం లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బాధితులు, ప్రజాసంఘాలు చేపట్టిన ఈ ఆందోళన తీవ్ర రూపం దాల్చింది.? ఏళ్ల తరబడి సాగుతున్న మార్కింగ్‌లు, కూల్చివేతలతో రహదారులు ధ్వంసమై గుంతలమయంగా మారాయి. దుమ్ము, ధూళికి తోడు తరచూ జరిగే ప్రమాదాలతో స్థానికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ భద్రతను కోల్పోతున్నారు.ఈ నేపథ్యంలో ప్రత్యేక జేఏసీ కూటమి ఏర్పడి ? అధికారుల చుట్టూ తిరిగినా,పరిపరి విధాల వినతుల అర్జీలు బుట్టదాఖలు కావడంతో వేరే దారిలేక దీక్షకు దిగారు.? రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, పాలకులు తక్షణమే స్పందించి హామీలు నెరవేర్చకపోతే ఈ పోరాటం మరింత ఉధృతం కానున్నదని హెచ్చరించారు. ఈ ఆమరణ నిరాహార దీక్షలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ నడింపల్లి శ్రవణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునుకుంట్ల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్, బి జే వై ఏం నాయకులు పాలకూరి రమేష్, పసునూరి సంపత్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## ధర్మాపురంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

**పెన్‌పహాడ్, ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర):**

మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను సోమవారం గ్రామ సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి, ఉప సర్పంచ్ నెమ్మది హుస్సేన్‌లు ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తుల సౌకర్యార్థం అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరిన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గుండు రామన్న, నెమ్మది కమలాకర్, నెమ్మాది శాలిని, అరూరి ఎలమంచి, గుండు వెంకన్న, గాయం వెంకట్ రెడ్డి, చిరు బొల్లికొండ లింగయ్య, బోల్లక వెంకన్న, గుండు సత్యనారాయణ, దొంగరి బిక్షం, గుండు చిన్నగోపయ్య, సంగిరెడ్డి నర్సిరెడ్డి, నెమ్మాది లక్ష్మయ్య, నెమ్మని లింగయ్య పాల్గొన్నారు.